



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 23, ఫిబ్రవరి 2026


## వార్డుల్లో తిరగండి..
# సమస్యలు తీర్చండి!

- వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే
- ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం
- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం
- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ





8 లో..

## ధనము కంటే
# ప్రజాబలమే గొప్పది

-సన్మానాలు బాధ్యతను పెంచుతుంది : మునిగడప పద్మ
-16వ డివిజన్లో నెహ్రూ బస్తి ప్రజల ఆధ్వర్యంలో కార్పోరేటర్ మునిగడప పద్మ కి ఘన సన్మానం



2 లో..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం 16వ డివిజన్‌లోని నెహ్రూ బస్తి ప్రజల ఆధ్వర్యంలో ఆ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, వెంకటేశ్వర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మునిగడప పద్మ మాట్లాడుతూ ఈ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలను, నెహ్రూ బస్తి ప్రజల ఆత్మీయతకు మేము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.



**సూర్య ప్రతినిధి ఖమ్మం** ఈఏడాది వానాకాలంలో అధిక వర్షాలతో వచ్చిన నష్టాలను అధిగమించి యాసంగి లో లాభాల సాగు చేద్దామనుకున్న ఖమ్మం జిల్లా రైతులకు సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. సాగర్ నీటి సరఫరాకు అధికారులు వారబందీ విధానం అమలు చేస్తుండటంతో పంటలకు సరిగా నీరందక ఎండి పోతున్నాయి.

2 లో..

## వారాబంధి తో
# పంట పండే దారేది




# వారాబంధి తో పంట పండే దారేది



పులిమీద పుట్రలా రాబోయే మార్చి నెలాఖరుకు సరఫరా బందు అనే వార్తలు అన్నదాతలను మరింత ఆందోళన గురి చేస్తున్నాయి. ప్రస్తుతం మొక్కజొన్న, వరితో పాటు మిరప అక్కడక్కడ కూరగాయలు సాగులో ఉన్నాయి నాగార్జున సాగర్‌లో పుష్కలంగా నీరున్నా వారబందీతో రైతులకు కంటి మీద కునుకు కరవైంది. ఖమ్మంజిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో 2.51లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. సాగర్ ఎడమ కాలువతో పాటు మధిర, బోనకల్లు బ్రాంచి కాలువలు ఉన్నాయి. బోనకల్లు బ్రాంచి కాలువ పరిధిలో కొణిజర్ల, చింతకాని, బోనకల్లు వైరా మండలాలతో పాటు జిల్లాలో 1.30లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. కొణిజర్ల, బోనకల్లు, మధిర, చింతకాని, రఘునాథపాలెం ఏన్కూరు, తల్లాడ, సత్తుపల్లి కల్లూరు పెనుబల్లి నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ఈ సాగు అధికంగా ఉంది. ప్రస్తుతం ఇది తల ఎన్ను, పీచు, గింజలు పట్టే, పాలకంకి కంకి తదితర దశలో ఉన్నాయి. నిరంతరాయంగా నీటి సరఫరా జరిగితేనే అధిక దిగుబడులు వస్తాయి. కొన్ని ప్రాంతాల్లో ఆయ కట్టుకు నీరందడం లేదని పేర్కొంటూ రైతులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. మొక్కజొన్న సాగు చేస్తున్న. మేజర్‌కు సాగు నీటిని నిలిపివేయడంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. ప్రస్తుతం పంట ఎండి పోయే పరిస్థితికి వచ్చింద అని చెబుతున్నారు ఆందోళన చేస్తున్న రైతులు చెబుతున్నారు. వారబందీ విధానం అమలు చేస్తున్నాం. ఎక్కడ నీటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. రైతులు సమస్య చెబితే స్పంది స్తున్నాం. అని నీటిపారుదల శాఖ అధికారులు సెలవిస్తున్నారు. కృష్ణాజిల్లాలోని కొన్ని ప్రాంతాలకు మొత్తంగా 84వేల ఎకరాల ఆయక ట్టుకు నీరందించాలి. వారబందీ విధా నాన్ని జనవరి 17నుంచి అమలు చేస్తు న్నారు. దీనికి సంబంధించిన సమాచా రాన్ని రైతులకు చేరవేయడంలో నీటిపారుదల, వ్యవసాయశాఖ అధికా రులు విఫలమయ్యారు. శాఖల మధ్య సమన్వయ లోపం రైతులకు శాపంగా మారుతోంది "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్"

## ధన బలము కంటే, ప్రజా బలమే గొప్పదని గత మూడు పర్యాయాలు



డివిజన్ ప్రజలు తమకు విజయాన్ని అందించి నిరూపించారన్నారు. గెలుపు,సన్మానాలు అనేటివి ప్రజల్లో ఇంకా తమ బాధ్యతను పెంచుతాయన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల సాధనలో తమ వంతు ప్రయత్నం చేసి ఈ డివిజన్ సంక్షేమానికి, అభివృద్ధికి ప్రజల ఆశయాలకు, ఆకాంక్షకు కట్టుబడి బాధ్యతలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ భార్యాభర్తల ప్రతిమతో కూడిన కేకును ముద్రించి కట్ చేయించి బస్తివాసులు వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బస్తీ పెద్దలు సావిత్రమ్మ, సుమిత్ర, గాయత్రి, సరోజ, మేరక్క, బేబీ, బత్తుల పద్మ, శ్రీలక్ష్మి, లావణ్య, మాణిక్యమ్మ, శాంత, సింధు, నాయకులు ఓం నారాయణ, గంగరాజు, తీట్ల దివాకర్, గడిదాసు కుమార్, సుధాకర్, రాజేష్, మండేలా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**ఆర్ఎస్ఎస్ లో చేరడానికి ఎలాంటి ఫీజు ఉండదు**
**కుల పట్టింపులు అస్సలు ఉండవు**
**తెలంగాణ ప్రాంత కార్యనిర్వహ కాశం రమేష్**






**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:** ఆర్ఎస్ఎస్ లో చేరడానికి ఎలాంటి ఫీజు ఉండదని, కుల వివక్ష పట్టింపులు అస్సలే ఉండవని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహా కాచం రమేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని హోటల్ కొనార్క్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రీయ సంఘ్ స్వయం సేవక్ సంఘ్ 1925 లో నాగపూర్ లో డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్ చే స్థాపించినట్లు గుర్తు చేశారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ఆర్ఎస్ఎస్ పని అన్నారు. వారిని జాతి నిర్మాణం లో భాగస్వాములు చేయడం ఆర్ఎస్ఎస్ పని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక దేశాల్లో 60 వేలకు పైగా శాఖలు నడుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాల్లో ఆర్ఎస్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ 2026 విజేతలుగా తుపాకులు శ్రీను, సుదర్శన్





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:** ఇటీవల జరిగిన ఫ్రెండ్స్ క్లబ్ 2026 కప్ విజేతలుగా తుపాకుల శ్రీను, సుదర్శన్ లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచారు. నాలుగు జిల్లాల టోర్నమెంట్ లో 35 సంవత్సరం విభాగంలో విభాగంలో పోటీని ఎదుర్కొని మొదటి స్థానానికి ఆ విషయం చేసుకున్నారు. సందర్భంగా తుపాకుల శ్రీను మాట్లాడుతూ తాను గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్లో విజేత ఎందుకు ప్రయత్నిస్తున్నామని ఆ ఫలితం నేడు దక్కిందని అన్నారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

**-వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం**
**-రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి**
**-సమస్యలు పరిష్కరించాలని కోరిన టి యు డబ్ల్యూ జె ఐ జే యు బృందం**
**-కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి**

**ఖమ్మం సూర్య న్యూస్:**
జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు



తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు కౌన్సిలర్లకు సన్మానం

పాల్గొన్న ఎమ్మెల్యే జారే,చైర్ పర్సన్,వైస్ చైర్మన్







అశ్వారావుపేట టౌన్,సూర్య(మేజర్న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి కళ్యాణ మండపంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్,ఆరుగురు మున్నూరు కాపు కౌన్సిలర్లకు సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం స్టేట్ జాయింట్ సెక్రటరీ బాపట్ల మురళీ పాల్గొన్నారు. మూడో వార్డు చిన్నంశెట్టి శీను, నాలుగో వార్డు కట్టా సింధుజ, ఐదవ వార్డు కొట్టే నాగ సునీత, 12వ వార్డు అట్టం రమ్య,16వ వార్డు దండా బత్తుల ఆదిలక్ష్మి, 18వ వార్డు తిరుమలశెట్టి వెంకన్న బాబు, లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట కాపు, మున్నూరు కాపు నాయకులు తమకు అండగా నిలబడ్డారని, వారి పట్ల తనకు ఎంతో అభిమానం ఉన్నదని, గెలిచిన తమ కులపు బిడ్డలకు ప్రోత్సహాన్ని అందించటానికి సన్మానం చెయ్యటం, అభినందించడం అనేది చాలా పెద్ద విషయం అని, గెలిచిన కౌన్సిలర్లు ఇంకా కష్టపడి సమస్యలు తమ దృష్టికి తేవాలని, ప్రజా సమస్యలు తీర్చటానికి తాను ఎప్పుడూ సంసిద్ధమని తెలిపారు. మున్నూరు కాపు కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చైర్ పర్సన్ జూపల్లి శశికళ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో గెలిపించి తమ వెనుకే నడిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అశ్వారావుపేట ను అభివృద్ధి చెయ్యటానికీ ముందు కొచ్చామని, అభివృద్ధి చేసే క్రమంలో అందరూ సహకారం అవసరమని తెలిపారు. వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి తమవెంట పనిచేసిన ఎమ్మెల్యేకి, నాయకులకు, కార్యకర్తలకు, ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపులు తామకు ఎంతో ప్రోత్సాహకన్ని ఇచ్చారని, వారితో తమకెంతో అనుబంధం ఉన్నదని అశ్వారావుపేట అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,గ్రంథాలయ కమిటీ చైర్మన్ పసుపులేటి వీరబాబు,మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు,చిన్నం శెట్టి సత్యనారాయణ,జూపల్లి ప్రమోద్,తాడేపల్లి రవి,బండారు శ్రీనివాసరావు,పసుపులేటి రామస్వామి,కొట్టే శ్రీనివాసరావు,బండారు సాయి,పసుపులేటి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 55వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తాం

–కార్పొరేటర్ సింగర హరిహరన్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి

– డ్వాక్రా సంఘాలు అంగన్వాడీల ఆధ్వర్యంలో కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ కూలిలైన్‌లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సింగర హరిహరన్, మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే డి.ఆర్.యుసి.సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డిలను శ్రీయుక్తి పేద ప్రాంత సమాఖ్య డ్వాక్రా సంఘాల సభ్యులు మరియు అంగన్వాడి టీచర్స్ కలిసి ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ సింగర హరిహరన్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతగానో కృషి జరుగుతుందని తెలిపారు. 55వ డివిజన్‌లో డ్వాక్రా సంఘాల సమావేశాలు మరియు వార్డు ప్రజల చిన్నచిన్న ఫంక్షన్స్, ప్రభుత్వ అధికారుల కార్యక్రమాల అమలు కోసం గతంలోనే రూ50 లక్షలు నిధులుతో శంకుస్థాపన చేయబడి పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజలను గాయపరుస్తూ భయపెడుతున్న కోతులను, కుక్కలను పూర్తిగా పట్టించడానికి, కార్పొరేషన్ కౌన్సిల్ తోపాటు జిల్లా కలెక్టర్ కమిషనర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి, డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి మీరాబాయి, ఓ.బీలు కాకటి లక్ష్మి, కమిటీ కార్ శోభ, లింగాలప్రమీల, చిప్పా లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ప్రసన్న లక్ష్మి, రాధా, రజిని, పద్మ, డ్వాక్రా శ్రీయుక్తి పేద ప్రాంత సమాఖ్యసభ్యులు, డివిజన్ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చ్ పాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో దండా బత్తుల ఆదిలక్ష్మికి సన్మానం



అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని దండా బత్తుల వారి వీధిలో ఉన్న బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ పాస్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం బత్తుల ఆదిలక్ష్మిని సన్మానించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన దండా బత్తుల ఆదిలక్ష్మి 175 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విషయమై సన్మానం చేసి చర్చ్ సంఘాలు దండా బత్తుల ఆదిలక్ష్మి ఇప్పటికే మూడుసార్లు వార్డు మెంబర్గా గెలుపొందారని నాలుగోసారి కౌన్సిలర్ గా పదవి చేపట్టిన సందర్భంగా తమకు సన్మానం చేయటం గౌరవప్రదమైన కార్యక్రమంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్ ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, శుభ్రమైన మరుగుదొడ్లు, సరిపడా బెంచీలు, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ఇబ్బందులను, దృష్టిలో ఉంచుకుని పరీక్ష ప్రారంభానికి ఒకటి,రెండు నిమిషాల సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రవాణా సమస్యలు, ట్రాఫిక్ జామ్‌లు, బస్సుల ఆలస్యం వంటి కారణాలతో ఆలస్యంగా చేరుకునే విద్యార్థులకు అన్యాయం జరగకుండా, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధులకు వచ్చే ప్రతి ఇన్విజిలేటర్ ,అధ్యాపకుల విద్యార్హత పత్రాలు,సర్వీస్ రిజిస్టర్లను బోర్డు అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. అర్హత లేని వారిని వెంటనే విధుల నుంచి తొలగించి, నిష్పాక్షికంగా పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. చీఫ్ డిపార్ట్మెంట్ అధికారులను కూడా నిబంధనలు ప్రకారం నియమించాలన్నారు. ర్యాంకుల ఒత్తిడిని తగ్గిస్తూ, సృజనాత్మక విద్యను ప్రోత్సహించే విధానాన్ని అమలు చేయాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను కోరారు.

## జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

– కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–నూతనంగా ఎన్నికైనటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం భద్రాద్రి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుజారి వెంకట్ సైక్లింగ్ గేమ్ జిల్లాలో అభివృద్ధి కొరకు సైకిల్స్ మరియు ట్రాక్స్ గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగింది. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి 20 సైకిల్స్ ను మంజూరు చేయమని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.బాబ్జి,సెక్రటరీ వి.వి.జి కృష్ణ, జాయింట్ సెక్రటరీలు చిన్నవెంకటే,బాబురావు , నరసింహారావు,షఫీ, ట్రేజరర్ నరేష్, చీమల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ప్రకటించాలి

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- రేష్నలైజేషన్ జీవో 25ను రద్దు చేయాలి.
- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్.





కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం టీచర్స్ భవన్ కొత్తగూడెంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు బి.మురళీమోహన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి రిపోర్టు ను తెప్పించుకొని మెరుగైన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసారు.ఉపాధ్యాయుల ఉద్యోగులకు 2023 జూలై 1వ తేదీ నుండి పిఆర్సి రావాల్సి ఉందని,ఇప్పటికే రెండు సంవత్సరాల కాలం గడిచిపోయిందన్నారు. ప్రభుత్వం పిఆర్సి ని ప్రకటించడంలో జాప్యం చేయడం తగదన్నారు.ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. పదవి విరమణ చెందిన ఉపాధ్యాయులకు రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని , రేష్నలైజేషన్ నిబంధనలు జీవో 25 ను సవరించాలని, ఉపాధ్యాయ పరీక్ష నుండి 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి లు జయరాజు, ఎస్కే పాషా, విజయకుమార్, హతిరామ్, తావురియా, ఆర్ రమేష్ కుమార్, ఎం పద్మారాణి, బి రాము, కే గంగాధర్, టిడబ్ల్యూ గురుకులం బాధ్యులు ఎస్ రవికుమార్, రాష్ట్రకమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్, వివిధ మండలాల ప్రధాన బాధ్యులు , ఎం శ్రీనివాసరావు, లక్ష్మణ్, చంద్రు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కోట్ల సూర్యనారాయణ, హసన్, సీతారామయ్య, సత్య శ్రీ, యశోద, జానకి దేవి, ఎం రాజేశ్వరరావు, రాజారావు, రాందాస్, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్)- మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు.తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు.అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం,చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, ధర్మకర్తలమండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, పెండ్లి రామిరెడ్డి పర్యవేక్షించారు.

# పెట్టం రాజు అకాల మరణం బాధాకరం

-షెడ్యూల్డ్ కులాల జేఏసీ ఆధ్వర్యంలో రెండు వేల రూపాయల ఆర్థిక సాయం..
-పూలమాలవేసి నివాళులు అర్పించిన షెడ్యూల్ క్యాస్ట్ జెఏసి నాయకులు...



భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- పెట్టం రాజు అకాల మరణం బాధాకరమని షెడ్యూల్డ్ కులాల జేఏసీ నాయకులు అన్నారు.. ఆదివారం ఉదయం తన స్వగ్రామం నెల్లిపాకలో ఆ యన పార్థివ దేహానికి పూలమాలలు వేసి షెడ్యూల్డ్ కులాల జెఏసి నాయకులు జోహార్లు అర్పించారు. ఈ నేపథ్యంలో షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో పెట్టెం రాజు కుటుంబానికి దాన కర్చుల నిమిత్తం రూ, 2000/- సాయం అందించారు.ఈ సందర్భంగా షెడ్యూల్ క్యాస్ట్ జేఏసీ తరపున నాయకులు అల్లాడి పౌల్రాజు ,గడ్డం సుధాకర్ రావు, ఏవి రావు, మాట్లాడారు..పెట్టం రాజు మరణం అత్యంత బాధాకరమని అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ అనేక దళిత ఉద్యమాలు తనదైన పాత్రను పోషించిన వ్యక్తి పెట్టం రాజు అని కులవ్యక్షిత అంటరానితనం రూపుమాపేందుకు జరిగిన ఉద్యమాలకు ఆయన పాత్ర ఎనలేనిదని వారు కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు తెలిపారు. భద్రాచలం తొలి తరం నాయకులలో ఆయన ఒకడని ఎ టువంటి బేద అభిప్రాయాలు లేకుండా అందరితో తలలో నాలుకల ఉండేవాడని కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చివరికి తుది శ్వాస విడిచాడనిఅన్నారు.ఈ కార్యక్రమంలో అల్లాడి పౌ ల్ రాజ్, సాధన పల్లి సతీష్, పూస శ్రీను, రావులపల్లి తిరుపతి, బసవరాజు, కోట దిలీప్, కోగిల గాంధీ, బుయ్యన వీరబాబు, చిధర్ గడ్డ శేఖర్ అవును సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరు
- ఏఎంసి ఛైర్మెన్ బి.రాంబాబు

ఇల్లందుఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-ఈనెల 28న స్థానిక కాలనీ సింగరేణి గ్రౌండ్లో సేవాలాల్ మహరాజు జయంతి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇల్లందు ఏఎంసి ఛైర్మెన్ బి. రాంబాబు తెలిపారు.సేవాలాల్ మహరాజు సమస్త మనవాళికి మర్గదర్శకులనీ, సేవలాల్ మహరాజు ఒక జాతికి,ఒక మతానికి పరిమితమైనవారు కాదనీ, విశ్వ వ్యాప్తంగా సమస్త మనవాళి సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరిన మహ దేవుడనీ అన్నారు.మహభోగ్ భండారో కార్యక్రమంను ఇల్లందు నియోజకవర్గం ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ 287వ సేవాలాల్ మహరాజు ముగింపు వేడుకకు ముఖ్య అతిథులుగా ఎం.ఎల్. ఏ కోరం కనకయ్య, ఎంపి బలరాం నాయక్,ఎస్పి, కలెక్టర్ హాజరుతారని తెలిపారు.



## మోదుగులగూడెంలో ఎన్ఎస్ఎస్ శిబిరం





ఇల్లందుఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)-ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్యస్యస్ పోగ్రామ్ ఆఫీసర్ తోడేటి రాజు ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం మొదుగుల గూడెం గ్రామంలో సామాజిక--ఆర్థిక సర్వే ఆదివారం నిర్వహించబడింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ పాల్గొని కార్యక్రమం ప్రత్యేకతను తెలియజేస్తూ గ్రామపంచాయతీలో విద్యార్థుల కృషిని అభినందించారు.సర్వే ప్రధాన ఉద్దేశ్యం గ్రామ ప్రజల సామాజిక--ఆర్థిక పరిస్థితులు, విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, నివాస స్థితి, వృత్తి, ఆదాయం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన వంటి అంశాలను అధ్యయనం చేయడం మొదలగునవి తెలిపారు. వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి 20 అంశాలతో కూడిన ఫారమ్ ద్వారా సమాచారాన్ని సేకరించారు.ఇటువంటి సర్వేలు గ్రామ సమస్యలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడతాయని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వం మరియు పరిశోధనా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు.

## పూనెం రుక్కమ్మ పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పూనెం రుక్కమ్మ (గుమ్మస్తా అక్క) శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె మరణించిన సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్, కాళ్ళూరి వెంకటేశ్వరావు, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మినేని పాండురంగరావు రామచంద్రాపురంలోని రుక్కమ్మ నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. రుక్కమ్మ కుమార్తె సత్యవతి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య,జవ్వాది వీరయ్య,కాళ్ళూరి ప్రవీణ్,వార్డు సభ్యులు చిలుకూరి శ్రీను, వేల్పుల గోపాలకృష్ణ, దొప్ప సత్యం,భూక్యా నర్సింహారావు, నల్లమోతు నరేష్,స్థానిక నాయకులు పూనెం వెంకటేశ్వర్లు, పూనెం పద్మ, ముక్తి లక్ష్మి, రాజాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి......







-రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి
-ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఏదులాపురం, సూర్య మేజర్ న్యూస్...**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ కి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత, వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని, అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుద్ధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డుల్లో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు.మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# గత పాలకులు ఈ ప్రాజెక్టుని విస్మరించారు - ఎమ్మెల్యే రాగమయి

- సీతారామ లిఫ్ట్ ప్రాజెక్ట్ కాలువ ప్యాకేజీ 6 పనులకు భూమి పూజ.
- సర్వే పనులు పారదర్శకంగా జరగాలి,- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
- భూములు కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుంది.
- రూ.327 కోట్లు వ్యయం 309 కిమీ, 58,095 ఎకరాలకు నీరు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కే ప్రజాధనం దుర్వినియోగం చేసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును విస్మరించారని కాంగ్రెస్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును పూర్తి సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రా పురం గ్రామంలో ఆదివారం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజ్ 6 కాలువ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదల, ముఖ్యమంత్రి బట్టి, మంత్రి పొంగులేటి సహకారంతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని పూర్తి చేసుకోగలిగామని అన్నారు. రూ. 327 కోట్లు వ్యయంతో 309 కిలోమీటర్లు 58,095 ఎకరాలకు స్థాయిలో నీరు అందుతుందని అన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల లోని రైతులకు పూర్తిస్థాయిలో రెండు పంటలకు అందుతుందని తెలిపారు. ఈ కాలువ సర్వే పనులు పూర్తి పారదర్శకంగా జరిపి రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఎలాంటి ఇబ్బంది కరగకుండా వారికి నచ్చే విధంగా చివరి రైతుకి నీరు అంది పూర్తి న్యాయం జరిగేలా చూడాలని కేవీఆర్ కన్స్ట్రక్షన్స్ వారిని విజ్ఞప్తి చేశారు. రైతులు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి తెలియజేశారు.



ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలువ నిర్మాణ పనులకు రైతుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం పూర్తిగా న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ వాసంతి, డి ఈ రామారావు,జెఈ, కేవీఆర్ జీఎం జాషువా, కెవిఆర్ పిఎం జనార్ధన్, తాసిల్దార్ వీరభద్ర నాయక్, ఎంపీడీవో అన్నపూర్ణ, రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ షేక్ రిజ్వానా కరిముల్లా, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, చీకటి రామారావు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి...

**చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మార్చి 31లోగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి ధరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.
అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2025 డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగంలో 10 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరములకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలని అన్నారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారము నింపి మార్చి 31, 2026 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయములో సమర్పించాలని, తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, మే 15, 2026 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని మగ్గంపై తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయ లక్ష్మీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెడకంటి విజయం సందర్భంగా మేడారంలో

# వనదేవతలను దర్శించుకున్న కల్లూరు శాంతినగర్ వాసులు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 22 :**
కల్లూరు పురపాలక సంఘం ఎన్నికల్లో 18 వ వార్డు నుంచి ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత అందరివాడు అందరికీ నోటిలో నాలుక లాగా ఉండే వ్యక్తి గుణవంతుడు విద్యావంతుడు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) విజయం సాధించడంతో స్థానిక శాంతినగర్ వీధికి చెందిన పలువురు పెడకంటి అభిమానులు ఆదివారం మేడారంలోని వనదేవతలు అయినటువంటి సమ్మక్క సారలమ్మలను వారు దర్శించుకుని వారి మొక్కులను తీర్చుకున్నారు తాజాగా పురపాలక సంఘం ఎన్నికల్లో తమ అభిమాన నాయకులు అయినటువంటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) విజయం సాధిస్తే తామంతా మేడారంలోని వనదేవతలను దర్శించుకుని మా మొక్కులను చెల్లిస్తామని ప్రతిన భూని వారు దీంతో సదరు 18వ వార్డు నుంచి తమ నాయకుడు అయినటువంటి పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) 18 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో వారంతా శనివారం రాత్రి కల్లూరు నుండి ప్రత్యేకంగా మేడారం జాతరకు



కేటాయించిన ప్రత్యేక బస్సులో సుమారుగా 50 మంది వేరువేరుగా తరలి వెళ్లి వారి మొక్కులను తీర్చుకున్నారు

సూర్య
సోమవారం 23 ఫిబ్రవరి 2026

# ఖాతాదారుల నమ్మకమే బ్యాంకు ఎదుగుదలకు దోహదం

**-భద్రాద్రి కోఆపరేటివ్ బ్యాంకు 24 వ బ్రాంచ్‌ను ప్రారంభించిన చెరుకూరి కృష్ణమూర్తి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



తమ బ్యాంకు ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందించడమే మా ఎదుగుదలకు కారణమని బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అన్నారు. అతితక్కువ వడ్డీలతో లోన్లు,వ్యాపారుల కు మెరుగైన లావాదేవీలు అందించేందుకు తమ బ్యాంకు విశిష్ట సేవలు అందిస్తూ,24 వ బ్రాంచ్ కు నాంది పలికిందన్నారు. భద్రాద్రి కోఆపరేటివ్ బ్యాంకు 24 వ బ్రాంచ్ ను రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో ఆదివారం బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆ అజిల్లా సహకార అధికారి,జాయింట్ రిజిస్ట్రార్ సి. సుధాకర్....తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఫెడరేషన్ లిమిటెడ్ కార్యనిర్వాహక అధ్యక్షులు మదన గోపాలస్వామి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా అనుబోస్ ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ చైర్మన్ తలసీల భరత్ కృష్ణ సేఫ్ డిపాజిట్ లాకర్ లను ప్రారంభించారు. గోల్డ్,సేఫ్ లాకర్ లను మాలాజి రాము ప్రారంభించారు. కంప్యూటర్ కౌంటర్ లను బ్యాంకు యజమాని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హయత్ నగర్ బ్రాంచ్ మేనేజర్ యం.వి. సత్యనారాయణ,భద్రాద్రి బ్యాంకు డైరెక్టర్లు దేవత రాజారావు,వేములపల్లి వెంకటేశ్వరరావు,మద్ది పిచ్చయ్య,రంగా శ్రీనివాసరావు, మేనేజర్లు రామారావు,శ్యామ్ సుందర్,కమలాకర్,జగన్మోహన్ రావు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలి

**- పారిశుద్ధ కార్మికుల సమస్య ఏమున్నా తెలియజేయండి.**

**- మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఆదివారం ఉదయం 5 గంటలకు సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ రిహన కమల్ పాషా మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులను కలిసి వారికీ వున్నా సమస్యలను అడిగి తెలుసుకుని మన మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ దృష్టికి తీసు కెళ్లి మీ సమస్యని పరిష్కరిస్తానని వారికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది.

# బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును చేదించిన కూసుమంచి పోలీసులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





రచయిత, యూ ట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఖమ్మం జిల్లా కూసుమంచి పోలీసులు ఛేదించారు. శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పరిస్థితులను, పరిణామాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణ హత్యకు దారి తీసినట్లు చెప్పారు. అశ్వరావుపేటకు చెందిన సుపారీ ముఠా శ్రీనివాస్ ను కత్తులతో పొడిచి, ఇనుపరాడ్లతో కొట్టి చంపినట్లు ఏసీపీ తెలిపారు. ఈ హత్యోదంతానికి, పవన్ కళ్యాణ్ పై శ్రీనివాస్ రాసిన పుస్తకానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏసీపి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం.. బొగ్గుల శ్రీనివాస్ హత్యకు దారి తీసిన పూర్తి వివరాల్లోకి వెడితే..బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు BOGGULA BBQ పేరుతో GST లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్ లో నివసిస్తూ యూ ట్యూబర్ గా, రచయితగా ప్రాచుర్యం పొందాడు. యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో వీడియోలు చేస్తుండేవాడు. శ్రీనివాస్ తో పాటు మేకల వేణుమాధవ్ రెడ్డి అనే వ్యక్తి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు BOGGULA BBQ పేరుతో GST లైసెన్స్ ఉండగా, వేణుమాధవ్ రెడ్డి 'మేకా ప్రాజెక్ట్స్' పేరుతో ఓ కంపెనీని స్థాపించి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే ఇందుకు రూ. కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన పరిస్థితుల కారణంగా శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డిల మధ్య తీవ్ర విభేదాలు, వివాదాలు తలెత్తాయి. ఆర్థిక ఒత్తిడికి BOGGULA BBQ కంపెనీ జీఎస్టీ లైసెన్స్ తిరిగి యాక్టివేట్ చేయించడం, కోటి రూపాయల జరిమానా భారం తదితర అంశాలు తోడవడంతో వేణుమాధవ్ రెడ్డి మదిలో హత్య యోచన మెదిలింది. ఈమేరకు కుట్ర పన్నిన వేణుమాధవ్ రెడ్డి అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వర్ రావును, షేక్ అబ్దుల్ హఫీజ్ ను, మహ్మద్ అజ్మత్ ఆలీ ఖాన్ తో కలిసి శ్రీనివాస్ హత్యకు కుట్ర పన్నాడు. కుట్ర అమలులో భాగంగా పోకల వెంకటేశ్వర్ రావు, అబ్దుల్ హపీజ్, ఆజ్మత్ ఆలీఖాన్ ముఠాకు రూ. 5.00 లక్షల మొత్తాన్ని వేణుమాధవ్ రెడ్డి సుపారీగా చెల్లించాడు. చెల్లించాల్సిన డబ్బును ఇస్తామంటూ ఈనెల 13వ తేదీన రాత్రి శ్రీనివాస్ ను ఆయా ముఠాతో పాటు వేణుమాధవ్ రెడ్డి నమ్మించారు. డబ్బుకోసం విజయవాడకు వెడదామని చెప్పి శ్రీనివాస్ ను కారులో తీసుకువెళ్లారు. ఆ మరుసటి రోజు 14వ తేదీన తెల్లవారుజామున నకిరేకల్ నుంచి జనగామ వైపునకు వెళ్లే దారిలో నిర్మానుష్య ప్రదేశంలో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు. శ్రీనివాస్ ను ఈ విధంగా చంపిన తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథకరచన చేశారు. ఇందులో భాగంగానే మృతదేహాన్ని కారులో తీసుకుని పాలేరు రిజర్వాయర్ లోకి పడేసి, అదుపుతప్పిన కారు ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. అయితే మొత్తం ఘటనలో ట్విస్ట్ ఏమిటంటే.. కారును రిజర్వాయర్ లోకి తోసేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన సుపారీ ముఠా మాత్రం పోలీసుల దర్యాప్తు నుంచి తప్పించుకోలేకపోవడం. కాగా ఈ కేసును విజయవంతంగా దర్యాప్తు జరిపిన కూసుమంచి సీఐ సంజీవ్, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్ఐలు నాగరాజు, సంతోష్, జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ దివ్యలను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు. అదేవిధంగా ఈ కేసులో సహకరించిన శ్రీకాంత్, సతీష్, వినయ్, ఉదయ్, పూర్ణచందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోంగార్డు రాంబాబును ఏసీపీ ప్రశంసించారు. నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తిచేసి, నిందితులను అరెస్ట్ చేసిన ఆయా అధికారులకు, సిబ్బందికి రివార్డులను కూడా ఏసీపీ అందించారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలో మీడియా టీం విజయం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని బీ గంగారం 15 వ బెటాలియన్, సత్తుపల్లి మీడియా 11 క్రికెట్ జట్ల మధ్య జరిగిన పోటీలో మీడియా జట్టు గెలుపొందింది. నిర్ణీత 15 ఓవర్లలో గంగారం 15వ బెటాలియన్ జట్టు 90 పరుగులు చేయగా, సత్తుపల్లి మీడియా 11 జట్టు 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించి విజయాన్ని సాధించింది. సత్తుపల్లి మీడియా 11 టీం కెప్టెన్ చీపు గంగాధర్, లింగగిరి రామకృష్ణ బ్యాటింగ్ లో ప్రతిభ కనబరిచి మీడియా 11 టీం కు విజయాన్ని ఆనందించారు. పోటీలో గెలుపొందిన టీం సభ్యులకు సీనియర్ జర్నలిస్ట్ ఖాదర్ బాబా బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చేనెల మొదటి ఆదివారం సత్తుపల్లి పోలీస్, మీడియా 11 టీం, 15వ బెటాలియన్ జట్ల మధ్య బెస్ట్ ఆఫ్ త్రీ మ్యాచ్ జరగనున్నట్లు మీడియా టీం వ్యవస్థాపకులు బీ.వీ రామారావు( టీవీ9) ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలు, వార్తల సేకరణలో నిత్యం తీరిక లేకుండా గడిపే పోలీస్, ప్రెస్ మిత్రుల మధ్య నిర్వహించే ఆటల ద్వారా స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని బి.వి రామారావు అన్నారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి, కల్లూరు మున్సిపల్ ప్రజాప్రతినిధులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఆదివారం ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి, పట్టణాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల రెండవరోజు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో కలిసి పాల్గొని నూలు ఒడికారు.

# "చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?



**-263 ఎకరాల భూదాహం.. నాడు నయీంతో కబ్జాలు**
**-నేడు డిగ్రీ కాలేజీపై కన్ను "నిలదీస్తే దాడులు**
**-ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు,ఇదా ఇందిరమ్మ రాజ్యం?**
**-కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**
**- డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు.

**చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?**

కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**-అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.**

తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు"గతంలో కేఆర్ రాజారెడ్డి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు.కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు. ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఘటన దుర్మార్గం

**- తీవ్రంగా ఖండించిన రజక సంఘం నాయకుడు పంతంగి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



నాగర్ కర్నూల్ లో కుమ్మెర జాతరలో రజక కుటుంబాన్ని అడ్డుకొని 2 నెలల పాపను కాలితో తొక్కి చంపిన ఘటనను పెనుబల్లి మండల రజక సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరావు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అమానవి యమైనదని, హేయమైన చర్యని ఘటనకు బాధ్యులైన వారిని తీవ్రంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటన చరిత్రలో ఎన్నడు జరగలేదని వంద రూపాయల కోసం రజక కుటుంబం గణేష్ చంద్రకళ మౌనికలను ఆలయంలోకి రాకుండా అడ్డుకోవడంమే కాకుండా రెండు నెలల పాపను ప్రాణాలు తీశారని ఈ ఘటనను రజక సంఘాలు, బీసీ ఎస్టీ ఎస్టీ మైనారిటీ సంఘాలు ప్రశ్నించాలని కోరారు. ఈ చర్య దుర్మార్గమని మానవతావాదులు ఈ ఘటనపై ముందుకు రావాలని కోరారు. ఈ ఘటన ప్రభుత్వం, పోలీసు శాఖ వారు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పంతంగి వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారత దేశ మొదటి విద్యాశాఖా మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు ఆజాద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాద్ వ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, కొణ తాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్, కల్వకుంట్ల గోపాల్ ,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్,

# వార్డుల్లో తిరగండి.. సమస్యలు తీర్చండి!

**- వారంలో ఐదు రోజులు.. రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే**
**- ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం**
**- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం**
**- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ**

**ఏదులాపురం : సూర్య మేజర్ న్యూస్.....**



"ఎన్నికల వరకే రాజకీయం.. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఫీల్డ్‌లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది**



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత**

అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.0

# స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

## -ఎస్వో టూ జిఎం బి శ్రీనివాస చారి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-

మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో ఆదివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ థింకింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి. శ్రీనివాస చారి మాట్లాడుతూ వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బాడెన్-పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ పత కాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి, గైడ్స్ టీచర్ బి.సరిత, విద్యార్థులతో కలిసి సర్వమత ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. యువతలో స్నేహభావం, సేవా దృక్పథం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. 2026 వరల్డ్ థింకింగ్ డే నినాదమైన " మన స్నేహం" భావాన్ని ఆచరణలోకి తీసుకువెళ్లాలని సూచించారు. వరల్డ్ థింకింగ్ డే 1926లో ప్రారంభమైనప్పటి నుంచి 100వ సంవత్స రంగా నమోదు కావడం ప్రత్యేక ఘన తని స్తుందన్నారు. గత ఒక శతా బ్ద కాలంలో స్కౌటింగ్-గైడింగ్ ఉద్యమం





ప్రపంచవ్యాప్తంగా బాలవిద్య, నాయకత్వం, సేవాభావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిందని శ్రీనివాస చారి తెలిపారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ మధ్య స్నేహబంధం, పరస్పర గౌరవం, సహకారం మరియు ఐక్యతను పెంపొందించడం ద్వారా శాంతి, సామరస్యానికి దోహదం చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరేందుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరిలో నిర్వహించిన శాంతి యాత్ర ర్యాలీని ముఖ్య అతిథి జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల నుండి కాలనీ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో గౌరవ అతిథులు, ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

## -సొంత ఖర్చులతో అంత్యక్రియలు



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం త్రీ టౌన్ పరిధిలో ఆదివారం ఓ వృద్ధుడు మృతి చెందిన విషయాన్ని స్థానికులు ఫోన్ ద్వారా బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలు కు సమాచారం అందజేశారు. సమాచారం తెలుసుకున్న చారిటబుల్ ట్రస్ట్ బృందం ఘటన స్థలానికి వెళ్లి స్థానికులతో మాట్లాడగా,మృతుడికి కుటుంబికులు ఎవ్వరు లేరని చెప్పారు. దింతో బాలు చారిటబుల్ ట్రస్ట్ మానవత్వం తో ఆలోచించి తమ సొంత ఖర్చులతో ప్రకాష్ నగర్ మున్నేరు వైకుంఠ దామంలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవలకు ప్రజలు అభినందనలు తెలియజేశారు. అనాధ శవాలకు అంత్యక్రియలు మాత్రమే కాకుండా,వృద్ధులకు,వికలాంగులకు పండ్లు,భోజన వితరణ వంటి సామాజిక సేవలు సాగించడం పట్ల ఖమ్మం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంత్యక్రియలు నిర్వహించిన వారిలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక,పి.వేణు,కె.సైదులు, గురవయ్య,గట్టికొండ చుక్కయ్య, కె.కాశయ్య,కె.సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు - రైతులు

## -మా భూముల సమస్యలు పరిష్కరించండి

## - పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి.





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

అటవి శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏరుగట్ల, రామచంద్రపురం రైతులు వాపోయారు. తమ సమస్యలను ఎమ్మెల్యే రాగమయి దృష్టికి తీసుకెళ్లారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ 6 కు సంబందించిన కాలువ పనులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామచంద్రాపురం సర్పంచ్ షేక్ రిజ్వానా, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ కరీముల్లా, ఏరుగట్ల రామచంద్రపురం గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు వివరించారు. ఏరుగట్లలో 163, 165, సర్వే నెంబర్లు, రామచంద్రపురంలో ఐదో నెంబర్ సర్వేలో సుమారు 1000 ఎకరాల భూములకు జలగం వెంగళరావు హయాంలో భూములకు పట్టాలు ఇచ్చారని 2017 లో భూ ప్రక్షాళనలో భాగంగా ఏమైనా అభ్యం తరాలను సూచించాలని రెవెన్యూ అధికారులు అటవీ శాఖను కోరారు. నాటినుండి నేటి వరకు అటవీ శాఖ నుండి ఎటువంటి అభ్యంతరాలు తెలపకపోవడంతో పాసు పుస్తకాలు రాక రైతులు రైతుబంధు, రైతు భరోసా ఇతర సంక్షేమ అవకాశాలు కోల్పోవలసి వస్తుందని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. అనేకమార్లు అటవీ శాఖ అధికారులను రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరినా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సానుకూలంగా స్పందిస్తూ అటవీ అధికారులతో మాట్లాడి రెవెన్యూ, అటవీ శాఖల జాయింట్ సర్వే నిర్వహించి రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు..

## -ఎంపీఓ షేక్ సబ్నా..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-

ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు పరిపాలనపై శిక్షణ తరగతులను సోమవారం నుండి ఏర్పాటు చేస్తున్నామని మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్నా ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల వ్యాప్తంగా 98 మంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 09:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు . మండల వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులు ఈ శిక్షణా తరగతులలో పాల్గొనాలని కోరారు.

# చైర్మన్ రెహానా కమల్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొంగులేటి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఆదివారం నాడ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషాలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని వారి నివాసం వద్ద మర్యాదపూరం గా కలుసుకోవడం జరిగింది. వారికి మంత్రి పొంగులేటి , ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పొంగులేటి నివాసం లో తేనేటి విందులో పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

## - డాక్టర్ నయీమ్ ఖురేషి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా. నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. ఆదివారం నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ వర్ధ ంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ అబుల్ కలాం స్వాతంత్రం తరువాత మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి గా సేవలు అందించారని గుర్తు చేశారు. దేశం లో విద్యారంగానికి తొలి విద్యా శాఖ మంత్రిగా ఆయన ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడని అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించారని అతను ప్రఖ్యాత పండితుడని మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడని భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా సేవలందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.షేక్ ఖలీల్, డా.షైక్ ఖాదర్, ఎం.డీ వసీమ్ సీనియర్ జర్నలిస్ట్ ఎం.యే వాహబ్, ఎండీ షరీఫ్, సైద్ తాజుద్దీన్, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

**-వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం**
**-రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి**
**-సమస్యలు పరిష్కరించాలని కోరిన టి యు డబ్ల్యూ జే ఐ జే యు బృందం,-కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారా యణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదు ర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని, దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.



యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు టి.జీ.ఈ-హైట్స్ సముదాయంలో భాగస్వామ్యం కావాలి

**-తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం పోలేపల్లి లోని టి.జీ. ఈ.హైట్స్ లో ఉద్యోగులు సమావేశం టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ తరపున నిర్వహించటం జరిగింది .
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈజేఏసీ సెక్రెటరీ జనరల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏలూరి ఏలూరి శ్రీనివాసరావు టి.జీ.ఈ హైట్స్ వర్క్ పురోగతిని సమీక్షించారు పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని మార్చి 15వ తారీకు వరకు నాలుగు టవర్స్ లోని సెల్లార్ లో పార్కింగ్ పనులు పూర్తి అవుతాయని నాలుగు టవర్స్ కి పెయింటింగ్ రిపేర్ వర్కులు పూర్తి అవుతున్నాయని ఇంటర్నల్ రోడ్స్ వర్క్ నడుస్తుందని తెలిపారు .ఇప్పటివరకు ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి బ్యాంకు లోన్ శాంక్షన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రొసీజర్ ను కంప్లీట్ చేస్తున్నామని దీనికి సహకరించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన బ్యాంక్ మేనేజర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగుల గేటెడ్ కమ్యూనిటీలో భాగస్వామ్యం కావాలని కోరారు. మార్చ్ 15వ తారీఖున జరిగే ఉద్యోగ సమ్మేళనాన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సకల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరీ శ్రీనివాసరావు ను ఉద్యోగ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి, టీఎన్జీవో



అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెడ్ ఎస్ జైపాల్, టీజీవో మాజీ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, ఎస్బిఐ కవరాజు నగర్ బ్రాంచ్ మేనేజర్ కట్టుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ ఎస్ టి బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం గోపి, మాధవరావు, యుటిఎఫ్ అధ్యక్షులు రంజాన్, హాస్టల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు రుక్మారావు, నెల్లూరు నాగేశ్వరరావు, విజయ, టీఎన్జీవో జిల్లా నాయకులు కోణార్, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు, టీజీవో కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, సతీష్ వేణు మనోహర్ రావు, టీజీవో కొత్తగూడెం జిల్లా బాధ్యులు మహేష్, దస్రు, రవి కిరణ్, గుంటుపల్లి వేణుగోపాల్ రావు, దేవేందర్, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం అధ్యక్షులు సైదులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు గెజిటెడ్ అధికారులు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

**-39 ఏళ్లకు ఏకమైన పూర్వ విద్యార్థులు**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**ఫిబ్రవరి 22 :**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 39 ఏళ్ల క్రితం విద్యను అభ్యసించిన నాటినుండి ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో అపూర్వ కలయికగా ఆత్మీయ సమ్మేళన కారక్రమాన్ని నిర్వహించారు. ఈ కళాశాలలో 1987-89 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన నాటి బాల్యమిత్రులు కొమ్మూరి శ్రీనివాసరావు, వి కంట్లపల్లి శ్రీనివాసరావు, కె బలరాం, జల్లా శ్రీనివాసరావులు తమ సహచర మిత్రుల చరవాణి ద్వారా నంబర్లను సేకరించి వారందరిని తాము చదువుకున్న కళాశాలలో ఒకే వేదికపై ఆశీనులయ్యేలా కృషి చేశారు. అలాగే ప్రస్తుతం చదివే విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మొదటి, రెండవ, మూడవ ప్రైజ్ మని ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమం లో తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న మహోన్నత వ్యక్తి అన్నం శ్రీనివాసరావు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరంలోని టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ లో గొల్లపల్లి నవీన్ వయస్సు 25 సంవత్సరా లుగత మూడు సంవత్సం ాలుగా దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ మృతి చెందినాడు. ఆరోగ్యం గా ఉన్నప్పుడు కుటుంబానికి ఆసరాగా ఉన్నాడు తల్లి వికలాంగురాలు తమ్ముడు వికలాంగుడుఏమి పని చేసుకోలేరు. అనారోగ్యం బారిన పడి ఉండగా భార్య వదిలేసి పోయినది. ఈ కుటుంబం దుర్భర స్థితిలో ఉండగా కుమారుడు మరణించగా తల్లి తమ్ముడు దుఃఖములో ఉన్నారు .మృతదేహాన్ని అంత్యక్రియలు కూడా చేసుకోలేక ఆర్థిక స్తోమత లేక అమృతదేహం ఇంటిలోనే ఉండగా ఇట్టి విషయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుడు గుండ్ల రవి, పేర్ల మధు అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు .వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మృత దేహం వద్దకు వెళ్లి మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ కి తరలించి అన్నం ఫౌండేషన్ లో ప్రజలు భద్రపరిచి కుటుంబ సభ్యుల సమక్షంలో నూతన వస్త్రాలు ధరింపజేసి తెల్ల వస్త్రంలో చుట్టి పూలు, పూలదండలతో గౌరవప్రదంగా నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అన్నంసేవా ఫౌండేషన్ ఈ కార్యక్రమంఆధ్వర్యంలో దహన సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల రవి, పేర్ల మధునవీన్ తల్లి లతా తమ్ముడు సాల్మన్ బంధువులు పాల్గొన్నారు.

# లోక్యతండా పాఠశాలకు వాటర్ కూలర్ బహూకరణ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని లోక్య తండా పాఠశాలకు వేసవికాలం దృష్ట్యా విద్యార్థులకు చల్లని నీరు అందించేందుకు దాత ఖమ్మ నగరం వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన తాటి శ్రీనివాస్ ముందుకు వచ్చారు. శనివారం జరిగిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో వాటర్ కూలర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదె వెంకన్నకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు వాటర్ అందించడం అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. సర్పంచ్ వడ్యా వెంకటేశ్ మాట్లాడుతూ.. దాతలు మందుకు వచ్చి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించడం ఇతరులకు ఆదర్శమన్నారు.ఈ సందర్భంగా దాత శ్రీనివాస్ ను సర్పంచ్ వడ్యా. వెంకటేష్, ఉప సర్పంచ్ నీలమ్మ, వార్డ్ సభ్యులు, వడిత్య శ్రీను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభద్ర, రవిరత్నం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఏదులాపురం నూతన ఛైర్మన్, వైస్ ఛైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి సన్మానించారు.ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా ఈరోజు సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ ఛైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్.,దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు,మద్ది నాగేశ్వరరావు,పరమేష్,మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

### -ఆర్ఎస్ఎస్‌లో చేరడానికి ఎలాంటి ఫీజు ఉండదు
### -కుల పట్టింపులు అస్సలు ఉండవు
### -తెలంగాణ ప్రాంత కార్యనిర్వహ కాశం రమేష్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఆర్ఎస్ఎస్‌లో చేరడానికి ఎలాంటి ఫీజు ఉండదని, కుల వివక్ష పట్టింపులు అస్సలే ఉండవని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ అన్నారు.ఆదివారం ఖమ్మం నగరంలోని హోటల్ కొనార్క్‌లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రీయ సంఘ్ స్వయం సేవక్ సంఘ్ 1925 లో నాగపూర్ లో డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్ చే స్థాపించినట్లు గుర్తు చేశారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ఆర్ఎస్ఎస్ పని అన్నారు. వారిని జాతి నిర్మాణం లో భాగస్వాములు చేయడం ఆర్ఎస్ఎస్ పని అన్నారు.ప్రజల భాగస్వామ్యం తో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనేక దేశాల్లో 60 వేలకు పైగా శాఖలు నడుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాల్లో ఆర్ఎస్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బ లక్షణాలతో వృద్ధుడు మృతి

### -డాక్టర్ రాజశేఖర్ గౌడ్ స్వయంగా మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
### -వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ రాజశేఖర్ గౌడ్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నగరంలోని రెండవ టౌన్ పోలీస్ పరిధిలో సరిత క్లినిక్ సెంటర్ సమీపంలో సుమారు 60 ఏళ్ల వృద్ధుడు మృతిచెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టగా, మృతుడు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గజ్జల సదానందంగా గుర్తించారు.ఈ సందర్భంగా డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ స్వయంగా మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతదేహంపై ఎలాంటి అనుమానం లేకపోవడంతో కుటుంబ సభ్యులు సహజ మరణమని లిఖితపూర్వకంగా తెలియజేయగా, పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాస్ మృతదేహాన్ని స్వగ్రామమైన మద్దులపల్లికి చేర్చారు.

**వడదెబ్బలపై అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ సూచన**

వృద్ధుడి మృతి నేపథ్యంలో డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ ల ముప్పు అధికమవుతోందని తెలిపారు. శరీరంలో నీరసం, డీహైడ్రేషన్ వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశాలు ఉన్న ందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పుష్కల ంగా నీరు, ద్రవాలు తీసుకోవడం, ఎండలో ఎక్కువసేపు ఉండకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## రజకులు పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..అన్నారపు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



రజకులపై దాడిచేసి చిత్రహింసలు చేసిన పెత్తందారులు పై హత్య నేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలో గత మూడు రోజులు క్రిందట శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అనుమతి లేకుండా,టికెట్ తీసుకోకుండా గుడిలోకి ఎందుకు పోయారంటూ రజకులను అసభ్య పదజాలంతో దూషించి రెండు నెలలు నిండిన పసిపాపని నిర్దాక్షణంగా అతి కిరాతకంగా వ్యవహరించి పాపను చంపడం చాలబాదకరమని అన్నారు.అక్కడున్న అగ్ర కులాల నాయకులు రాచరిక పరిపాలన చేస్తున్నారని ఆ యామోహంతోనే కుల వివక్షను చూపుతూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పసిబిడ్డ సావుకు కారణమైన అగ్రకులాల వారిపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా నష్టపోయిన కీర్తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కనకబండి సీతమ్మ మరణం సిపిఐ కి తీరని లోటు

### -మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి
### -సిపిఐ నాయకులు బాగం,దండి,మౌలానా, కర్నాటి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు.ఆదివారం తమ స్వగ్రామం భైరవునిపల్లి లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్,రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్థివదేహాన్ని కి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...సీతమ్మ లేని లోటు సిపిఐ కి తీరని లోటని అన్నారు.ఆమె అందరి తో కలివిడిగా ఆప్యాయంగా ఉండేది అని కొనియాడారు.పార్టీ కార్యక్రమాల్లో పలు పంచాయతీ విషయాలలో పను సూచనలు చేసేదని తెలిపారు.ఆమె మరణం బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్, గుండపనేని చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి,బాగం నరసింహారావు,పాల్తియ శ్రీనివాసరావు, అశోక్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్ సహాయ కార్యదర్శులు పార్టీ శ్రేణులు ఉన్నారు.అదే విధంగా సీతమ్మ కు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించిన వారిలో. మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నుపుసల సీతారాములు,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు, కూరాకుల నాగభూషణం, శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు, నల్లని మల్లికార్జునరావు,వల్లాల రాధాకృష్ణ,కె.వి.రెడ్డి,గుడవర్తి నాగేశ్వరరావు,యడ్ల తిరుపతిరావు,పాగర్తి సుధాకర్,మల్లెబోయిన గోవిందరావు,పగిడికత్తుల రామదాసు,సి.వై. పుల్లయ్య ఉన్నారు.

# జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి

## -ఉద్యమకారులకు తామరపత్రం,250 గజాల స్థలం కేటాయించాలి

## -తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహా లో పెన్షన్ రూ.25 వేల ను చెల్లించాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం ఉద్యమకారుల జేఏసీ సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రం ను అందించాలని కోరారు.ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.250 గజాల స్థలం,ఇంటి నిర్మాణం,ఉచిత రైలు,బస్సు,ఆరోగ్యబీమా,హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం చెత్తశుద్ధిని



నిరూపించుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వంకు ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జెఏసి నాయకులు కాకుమాను మల్లికార్జునరావు,వడ్డే జగన్,మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు,తీగ రాములు,జి ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు,మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి m.v రమణ KGKS రాష్ట్ర అధ్యక్షులు

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం జిల్లా సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బొడపట్ల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వీ.జ రమణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు.

గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు.కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు.ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని, పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అది కూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.ఈ నెల 17 తేదీన ఇందిరా పార్క్ వద్ద ఖ+ఖూ ఆధ్వర్యంలో జరిగిన నిరాహార దీక్షకు స్పందించిన ప్రభుత్వం 3 కోట్ల రూపాయలు మాత్రమే రిలీజ్ చేశారు,మిగతా 11 కోట్ల రూపాయలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ ముట్టడిస్తాం అని



హెచ్చరించారు.జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, మర్రికంటి శ్రీను, మొక్క నాగేశ్వర్రావు, రెడ్డిమళ్ళ వెంకటయ్య, బొడపట్ల నాగేశ్వర్ రావు,మడిపల్లి వెంకన్న, మద్దెల పుల్లరావు, ముత్యం రామకృష్ణ, అల్లాడి వెంకటేశ్వర్ రావు,గుండ్ల కిరణ్ పాల్గొన్నారు...

# సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోండి - జీవితాన్ని ఆస్వాదించండి

## -బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ ) :**



విద్యార్థి దశ నుంచి సానుకూల దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా అన్ని సానుకూలంగా మారతాయని మనం ఏం కోరుకుంటామో అదే మన భవిష్యత్తు అని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి హితవు పలికారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నందుగల ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నడపబడుతున్న బాలుర వసతి గృహం నందు ఒత్తిడి నిర్వహణ సంతోషకరమైన బాల్యం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఎవరి జీవితము పూలపాన్పు కాదని కష్టతరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తేనే విజయం యొక్క రుచిని ఆస్వాదిస్తారని అన్నారు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సజ్జన సాంగత్యం, సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్న చిన్న విషయాలకి కృంగిపోవడము ఒత్తిడికి లోనవడము ఒంటరిని అనే భావనను వదిలివేయాలని, చదువుపై శ్రద్ధ ఆసక్తి , సాధన అనేది మన భవిష్యత్తు ను నిర్ణయిస్తాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సబ్జెక్టు పై పట్టు సాధించాలని చిన్నచిన్న విభాగాలుగా అంశాలను విభజించి చిత్రాల రూపంలో గుర్తుంచుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 10 అయినట్టుగా ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు బాలలకు సహాయకారిగా ఉండడానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ అపజయాలు ఎప్పుడూ మన భవిష్యత్తుకు కొలమానం కాదని కృంగిపోకుండా మరోసారి ప్రయత్నం లోపం లేకుండా శ్రద్ధ పెడితే విజయం చేతికందుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారని ఇది చాలా సాధారణ విషయమని దానిని అధిగమించాలంటే మనల్ని మనం తెలుసుకోవడం ఏకైక మార్గమని తెలిపారు. భావోద్వేగాలను అణిచివేయకుండా, నమ్మకమైన వ్యక్తులతో చర్చించడం ద్వారా లేదా మనసుకు నచ్చిన పని ఏదైనా ఆటలు ఆడడం డ్రాయింగ్ బుక్ రీడింగ్ ధ్యానం వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా ఆందోళన తగ్గించుకోవచ్చని తెలిపారు.

తమ సంస్థ ద్వారా నిరంతరం బాలలకు మానసిక ఒత్తిడి అధిగమించడానికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వార్డెన్లు రుక్మారావు రమేష్ స్టాలిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ కవిగా వీరబాబుకు ఘన సన్మానం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి,మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ఘన సన్మానం పొందారు.ప్రపంచ తెలుగు కవుల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో నిర్వహించిన సదస్సులో తన ప్రతిభ ను కనపరిచారు.దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు,ఏపీ తెలుగు సాహిత్య అకాడమీ,సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ.విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరబాబు మాట్లాడుతూ...తనకు ఎన్నో అవార్డులు, సన్మానాలు జరిగినప్పటీకీ, వెంకయ్య నాయుడు తన సాహిత్యం ను మెచ్చుకుని...భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ పరిధిలో గుర్తుతెలియని సుమారు 58 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందగా మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది టూటౌన్ పోలీస్ వారికి గుర్తు తెలియని మృతదేహంగా సమాచారం ఇచ్చి మృతదేహాన్ని మార్చ్యూరి లో భద్రపరిచినారు సోషల్ మీడియా ద్వారా మృతదేహాన్ని బంధువులు గుర్తుపట్టినారు. మృతుడి వివరాలు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన భూక్య రామారావు ది గా గుర్తించినారు మృతుడు 42 సంవత్సరాల క్రితం బాణాపురం నుండి వెళ్లిపోయి మృతదేహంగా లభ్యం అయినాడు .మృతుడి తల్లిదండ్రి ఇద్దరు చనిపోయినారూ అని బంధువుల ద్వారా తెలిసినది మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.మృతుడికి స్వస్థలంలో సొంత ఇల్లు లేక తల్లిదండ్రి మరణించి భార్య ఎక్కడుందో తెలియక మృతదేహాన్ని ఎక్కడికి తీసుకెళ్ళి అంత్యక్రియలు చేయాలని బంధువులు ఊరు వారు మృతదేహాన్ని ఖమ్మంలోనే అంతేక్రియలు చేయాలని పోలీసువారికి సమాచారం ఇవ్వగా టూ టౌన్ పోలీస్ వారు మృతుడి బంధువులు సమాచారం మేరకు నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని మార్చురీ నుండి టూ టౌన్ పోలీసులు మార్చురీ సిబ్బంది మృతుడి బంధువుల సమక్షంలో స్వాధీనం చేసుకొని గౌర ప్రధంగా బంధువుల సమక్షంలో తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలు దండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది మృతుడి బంధువు భూక్య ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు..0

# భావి భారత పౌరులను తీర్చిదిద్దేది స్కౌట్స్ అండ్ గైడ్స్

-సింగరేణి సంపూర్ణ సహకారం అందిస్తుంది
-జిఎం (పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్
-గానాంగ్ "వరల్డ్ థింకింగ్ డే"





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఆదివారం "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.వి.కిరణ్‌కుమార్ హాజరై భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సర్వ సమ్మత ప్రార్ధన నిర్వహించి బేడెన్ పవల్ విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం స్కౌట్స్ ఉద్యమ స్థాపకుడు బేడెన్ పవల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 22న "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమాన్ని సింగరేణి సంస్థ వ్యాప్తముగా అన్ని ఏరియా లలో ఘనముగా నిర్వహించుకుంటున్నామన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు స్కౌట్స్ విధ్యార్ధులకు దేశ భక్తి, నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయంలో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని పేర్కొన్నారు. అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందన్నారు. కులమతాలకు అతీతంగా సహజీవనాన్ని అలవరిచేదే స్కౌట్స్ అండ్ గైడ్స్ అని మనకు వచ్చే మంచి ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే మానవజన్మకు సార్ధకత లభిస్తుందని వివరించారు. ఈ ప్రపంచ ఆలోచనా దినోత్సవం రోజున స్కౌట్స్-గైడ్స్ ఈ దిశగా ప్రతిన బూనాలని అన్నారు. అదే విధముగా సమాజహిత కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సింగరేణి రోవర్లు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు. అనంతరం "ప్రపంచ శాంతి" ని కాంక్షిస్తూ చిల్డ్రన్స్ పార్క్ నుండి రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన ర్యాలీని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.వి.కిరణ్ కుమార్ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన "అడ్వెంచర్ యాక్టివిటీస్" (సాహసోపేత కృత్యాలు), మంకీ క్రోల్, ఫీడింగ్ బాల్స్, రోప్ క్లైమ్బింగ్స్, టైర్ జంపింగ్ లలో స్కౌట్స్, గైడ్స్, కబ్స్, బుల్ బుల్స్ , రోవర్స్-రేంజర్స్, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాటు డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, సీనియర్ పిఓ అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, యూనిట్ లీడర్లు , సింగరేణి ఎయిడెడ్ పాఠశాల, శ్రీశారదా విద్యాలయం, సెంట్ జేవియర్ పాఠశాల, సింగరేణి మహిళా జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలకు చెందిన దాదాపు 145 మంది స్కౌట్స్ స్టూడెంట్స్ , వారి స్కౌట్ మాస్టర్స్, రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కలలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

-అల్లాడి నరసింహారావు
-ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభం



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన మిరియాల రమేష్ ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను భద్రాద్రి కొత్తగూడెం ఓబిసి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారులకు ఇండ్లు మంజూరై నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఇంటి నిర్మాణాలకు దశల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. జూలూరుపాడు మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని,ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరమైందని అల్లాడి అన్నారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చొరవతో త్వరలో మరిన్ని ఇండ్లు మంజూరవుతాయని అల్లాడి నరసింహారావు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతిటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ రుణం ఎన్ని జన్మలైనా తీర్చలేనిది

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని 9వ డివిజన్ పరిధిలోని గుడిపాడు గ్రామంలో పాల్వంచ పట్టణ ప్రముఖులు ఎం ఉమాదేవి ఆదివారం ఆదివాసి పేద మహిళలకు కూతుర్లతో కాళ్లు కడిగి సన్మానం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుటుంబంలో అమ్మ పాత్ర అన్నిటికంటే ముఖ్యమైనదని కుటుంబాన్ని నడపడంలో అన్ని విధాలుగా కృషి చేస్తూ బిడ్డల భవిష్యత్తుకై సర్వం త్యాగం చేస్తున్న మాతృమూర్తులు అమ్మానాన్నలన్నారు. వారి త్యాగం వల్లనే పిల్లలు గొప్పవాళ్లుగా ఎదగగలుగుతారని అందుకే ఇంటా, బయట అన్నింట గెలిపించగల అమ్మ గొప్పదనాన్ని సాటేందుకు కూతుర్ల చేత తల్లులకు సన్మానం జరిపి తల్లుల నుండి పిల్లలకు దీవెనలు అందించేందుకు మా యొక్క కృషి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సుహానా, అయాన్స్, ప్రసన్న కుమారి సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, పద్మ గ్రామస్తులు సుధారాణి, సుజాత, సుమలత, సుధా, చిట్టెమ్మ, భద్రమ్మ, సావిత్రి, రోజా, లలిత తదితరులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్) ఈ2-గ్రేడ్ పోస్ట్ ల భర్తీ కి అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2-గ్రేడ్ పోస్టులను అంతర్గత అభ్యర్ధులతో భర్తీ చేయుటకు ఈ ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ఆసిస్టంట్ ఇంజనీర్(సివిల్) ఈ2-గ్రేడ్ '4' ఖాళీ కు గాను అర్హులయిన '126' మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '113' మంది అభ్యర్ధులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్), వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏ.జే.ఎం మురళీధర రావు, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, డివై.మేనేజర్(ఐటి) ఎన్.చంద్ర శేఖర్, విజిలెన్స్ ఆఫీసర్లు కె. జగదీష్ కుమార్, కే.రామకృష్ణ, సీనియర్ పిఓ పి.కాంతారావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది, రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.ం

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా గూగులోత్ వంశీ ఎన్నిక

-విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు పోరాటాలు నిర్వహిస్తాం- వంశీ

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా జూలూరుపాడు మండలం మాచిన పేట గ్రామానికి చెందిన గుగులోత్ వంశీ ఎన్నికయ్యారు. అఖిలభారత విద్యార్ధి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)రాష్ట్ర నాల్గవ మహాసభలు నిజాంబాద్ జిల్లా వేదికగా జరిగాయి. రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నికైన వంశీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నూతనంగా విద్యారంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల సరైన విధానం లేదని, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోనేలా ఉదృతంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నింపడం కోసం కృషి చేస్తామని,మతోన్మాద భావాజాలాన్ని విద్యాసంస్థల్లో అరికట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్య సామాన్యులకు అందని ద్రాక్షాలా మిగిలిందని, విద్య వ్యాపారంగా మారి ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలహీనత చేస్తూ కార్పోరేట్ విద్యాసంస్థలకు దాసోహమవుతున్నాయని విమర్శించారు. భద్రాద్రి జిల్లా అంటేనే కమ్యూనిస్టులకు కంచుకోటని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సూచనలు సలహాల మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని గుగులోత్ వంశీ పేర్కొన్నారు. తనను ఎంపిక చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# భట్టి విక్రమార్క కుమారుని పెండ్లి పత్రికను అందజేసిన మంగీలాల్ నాయక్





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుని పెండ్లి పత్రికను జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు. మార్చి 5వ తేదీన హైదరాబాద్ నగర వేదికగా జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నందిని విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ పత్రికను అందచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,ఒబీసీ సెల్ జిల్లా ఛైర్మన్ అల్లాడి నరసింహారావు,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,సాయిరాం తండా సర్పంచ్ సుమలత,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ లకు మంగీలాల్ నాయక్ అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ,మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్తి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన పసుమర్తి కృష్ణారావు రాజేశ్వరి దేవి దంపతుల కుమారుడి వివాహ వేడుక రంగ రంగ వైభవంగా జరిగింది ఈ వివాహ వేడుక అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు కృష్ణారావు నివాసానికి వెళ్లి నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ క్రమంలోనే వివాహ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కొత్తపేట కాలనీలో జరిగిన ఆదివాసి సంఘం నాయకుడు సున్నం శ్రీనివాసరావు సోదరుడి కుమార్తె కుమారుడి ఓణీలు మరియు పంచ కట్టు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, వార్డు సభ్యులు ధారా రాము, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీను, యువజన నాయకుడు బుల్లికొండ ప్రభాకర్, బెక్కం వెంకటేశ్వరరావు, కౌలూరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డు తీసుకున్న మాలతి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- హైదరాబాద్‌లో ఈనెల 12 వ తేదీన నిర్వహించిన ఈ కార్యక్రమంలో 116 పాటలు 116 సింగర్స్ జయవంతం అయిన సందర్భంగా ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు రంగస్థల నటుడు గాయకుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జానపద కోశాధికారి ,శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు జూనియర్ గద్దర్ భాషా అధ్వర్యంలో మాలతిని సన్మానించారు. ఆదివారం నవభారత్ వసంత ప్రోగ్రాంలో చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆమె ఇలాంటి అవార్డులు ఎన్నో తీసుకోవాలని ఆకాక్షించారు.



# 40 .44 వ డివిజన్ కార్పొరేటర్లను ఘనంగా సన్మానించిన నాయకులు




పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) కొత్తగూడెం కార్పొరేషన్లో 40,44 డివిజన్లో కార్పొరేటర్లుగా గెలుపొందిన అడుసుమల్లి సాయిబాబు,వీసంశెట్టి విశ్వేశ్వరరావులను పాల్వంచ పట్టణ సిపిఐ మాజీ కార్యదర్శి కొమ్మవరపు ఆదాము దండోరా నాయకులు దండోరా శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో ఆదివారం వారికి శాలువ పూలమాలలతో ఘన సన్మానం చేశారు. సాయిబాబు, విశ్వేశ్వరరావులకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను వారికి గుర్తుగా బహుకరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అట్లూరి సాంబశివరావు, హెచ్ మధు, కొత్తపల్లివంశీ, సిపిఐ మండల కార్యదర్శి విసంశెట్టి పూర్ణచంద్రరావు, శనగరపు శ్రీనివాస్, లాలూపాషా, మదుపుఉపేంద్ర చారీ, రామదుగు రామాచారీ, తదితరులు పాల్గొన్నారు.

# అనంతరం గ్రామంలో హైమాస్ట్ లైటింగ్ వెలుగులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ కూడలి ఎస్ సి సి ఎల్ సంస్థ నిధులతో ఏర్పాటుచేసిన హైమాస్ సెంట్రల్ లైటింగ్ తొ కొత్త వెలుగు సంతరించుకుంది. నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గ్రామ పెద్దలు దొడ్డ ముత్తయ్య స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్,ఉప సర్పంచ్ కుంజా రవికుమార్,వార్డు నెంబర్లు చాట్ల రామనాథం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐఎన్టీయూసీ నేత రజాక్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం ఏరియాలొ జరిగిన వివాహ కార్యక్రమంలో ఐఎన్టియుసి నేత ఎండి రజాక్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆదివారం రుద్రంపూర్ లో ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ చిలక రాజయ్య కుమారుడు డాక్టర్ హరీష్, డాక్టర్ నేహ అంజుమ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం శ్రీ శ్రీ కనకదుర్గమ్మ టెంపుల్ లో జరిగిన ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడమే కాకుండా కుటుంబ సభ్యులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## సున్నం వారి ఓణీల వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దంపతులు..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) గిరిజన సంఘం నాయకుడు, పాత్రికేయుడు సున్నం శ్రీనివాసరావు సోదరుడి కూతురు ఓణీలు మరియు కొడుకు పంచ కట్టు వేడుక కార్యక్రమం పట్టణంలోని కొత్తపేట కాలనీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నాగమణి దంపతులు పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు స్థానికులు పాల్గొన్నారు.

